జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 8-6-2025 పేజీలు : 6

## సరదాగా స్నానానికి వెళ్లి.. గోదావరిలో ఆరుగురి గల్లంతు

**మహదేవపూర్ రూరల్/భద్రాచలం, జూన్ 7:** సరదాగా స్నానానికని గోదావరి నదికి వెళ్లి ఆరుగురు గల్లంతయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. అంతా 18 ఏళ్లు, ఆలోపు వయసువారే. అందులోనూ తండ్రి కళ్ల ముందే ఇద్దరు కుమారులు కూడా నీళ్లలో కొట్టుకుపోవడం విషాదకరం. మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన పట్టి వెంకటస్వామి కుమారులు పట్టి మధుసూదన్ (18), పట్టి శివమనోజ్ (15), వారి బంధువు తొగరి రక్షిత్ (13), మహాముత్తారం మండలం కొర్లకుంటకు బొల్లెద్ల రాంచరణ్ అలియాస్ పండు (17), స్తంభంపల్లి (పీపీ) గ్రామానికి చెందిన పసుల రాహుల్ (18) కలసి శనివారం అంబట్‌పల్లిలో ఓ పెళ్లికి వెళ్లారు. వారికి స్థానికులైన కర్నాల సాగర్ (16), శివమణికంఠ జత కలిశారు. అందరూ మేడిగడ్డ వద్ద గోదావరిలో సరదాగా స్నానం చేసేందుకు వెంకటస్వామి ఆటో తీసుకుని బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. అయితే వెంకటస్వామి వారించి, తానే ఆటోను నడుపుకొంటూ గోదావరి వద్దకు తీసుకువచ్చారు. వెంకటస్వామి, శివమణికంఠ ఒడ్డునఉండగా.. మిగతా వారు సాయంత్రం నదిలోకి దిగారు. లోతు ఎక్కువ, ప్రవాహం వేగంగా ఉండటంతో మధుసూదన్, శివమనోజ్, రక్షిత్, సాగర్, రాంచరణ్, రాహుల్ కొట్టుకుపోవడం మొదలుపెట్టారు. వారిని కాపాడేందుకు శివమణికంఠ, వెంకటస్వామి ప్రయత్నించారు. కానీ బ్యారేజీ వద్ద 5 వేల క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతుండటంతో సాధ్యపడలేదు.



5 లో..

# రేషన్ పరేషాన్

సర్వర్ ప్రాబ్లంతో చాలా మంది వెనక్కిఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం అందుకు తగినట్లుగా ఏర్పాటు చేయకపోవడంతో జిల్లా వ్యాప్తంగా తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులు రేషన్ దుకాణాల వద్ద అవస్థలు పడుతున్నారు. సన్నం బియ్యం అందుతాయో లేవోనన్న ఆందోళనతో షాపుల వద్ద బారులు తీరి నిల్చుంటున్నారు. గంటల తరబడి లైన్లలో నిలబడలేక సంచులు, కార్డులు పెడుతూ వేచి చూస్తున్నారు. మరోవైపు సర్వర్‌లో తలెత్తిన లోపంతో రోజంతా పడిగాపులు కాస్తూ ఓపిక నశించి తిరిగి నిరాశతో ఇళ్లకు వెళ్తున్నారు.

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ 7:

## ఘనంగా బక్రీద్ వేడుకలు..



లోపలి పేజీల్లో..

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచి మానేరు విద్యా సంస్థలు

విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన
హగ్స్ అండ్ హార్ట్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను
ప్రారంభించిన బండి

3 లో..



# ఊర పోచమ్మ విగ్ర ప్రతిష్టకువిరాళాలు అందజేసిన సిరికొండ ప్రశాంత్

**టేకుమట్ల జూన్ 07 ప్రజాజ్యోతి న్యూస్:**
టేకుమట్లమండలంలోనివెంకట్రావుపల్లి,కుమ్మరిపల్లె,జోడుపల్లె గ్రామంలో ఊర పోచమ్మ విగ్ర ప్రతిష్ట కార్యక్రమానికి విరాళం తన వంతు గా 10116/- రూపాయలు పంపిన తెలంగాణ రాష్ట్రయువజననాయకులు సిరికొండ ప్రశాంత్ పంపిన విరాళం మండల కార్మికశాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ,బిఆర్ఎస్ గ్రామకమిటీఅధ్యక్షులు కలసి.ఆలయ కమిటీ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో సముద్రాల ముండయ్య,మాజీ సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్,యువజన నాయకులు అన్నవేని రమేష్,తిప్పల దేవేందర్,కుక్కల తిరుపతి,నేరెళ్ల సునీల్,శంకర్,



సారయ్య,మొండి, కుక్కల చిన్న,రాజయ్య, సతీష్,సారయ్య, పున్నం రాజేందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రజకుల ఉచిత విద్యుత్ బకాయిలుచెల్లించాలి

**పాలకుర్తి జూన్ 07/ ప్రజా జ్యోతి/**
రజకుల ఉచిత విద్యుత్తు బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈనెల 17న హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని శనివారం మండలంలోని గూడూరు గ్రామలో కరపత్రాలు ఆవిష్కరించడం జరిగినది. అనంతరం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్ మాట్లాడుతూ జూన్ 17న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలని తెలిపారు.గత ప్రభుత్వం రజకులకు 250 విద్యుత్తును కేటాయించారని, కాంగ్రెస్ ప్రభుత్వం రజకులకు చెందిన విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించకపోవడం పెరిగి రజకులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని కోరారు. రజకులకు ఇందిరమ్మ ఇళ్ల ఇవ్వాలని 50 సంవత్సరాల నిండిన రజకులకు పెన్షన్ ఇవ్వాలని, రాజీవ్ యువ వికాసంలో రజకులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ




కార్యక్రమంలో మండల నాయకులు జ్యోతి యాదగిరి గూడూరు గ్రామ అధ్యక్షు లోంక రజాక్ కార్యదర్శి జ్యోతి అంజయ్య లోంక పరశురాములు జ్యోతి సోమయ్య లోంక ఈశ్వరయ్య లోంక పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**-చెల్పూర్ ఈద్గా లల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 07:**
శనివారం ఈద్ ఉల్-అధా (బక్రీద్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ఈద్గా లల్లో జరిగిన బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం బక్రీద్ పండుగ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని సందేశాన్ని బక్రీద్ తెలుపుతుందన్నారు. చెల్పూర్ ఈద్గా లల్లో వివిధ అభివృద్ధి



పనులకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ కావటి రజిత రవీందర్ మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లను చేర్పించండి




**గణపురం ప్రజాజ్యోతి జూన్ 07 :**
భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం కర్కపల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రాజ సమ్మయ్య సునీత పంచాయితీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్ లక్ష్మారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ మొలుగూరి రాజు గడ్డం రాజశేఖర్ మామిడాల శరత్ బాబు వినోద్ కుమార్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని పిల్లల బంగారు భవిష్యత్ కై ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని గ్రామంలోని 1వ తరగతి నుండి ఏడవ తరగతి వరకు గ్రామంలో ఉన్న పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసారు.

# అంబటిపల్లి గ్రామంలో తీవ్ర విషాదం

**మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గోదావరిలో ఆరుగురు గల్లంతు**

**గాలింపు చర్యలు చేపట్టిన ఎస్సై పవన్ కుమార్**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 7 (ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద గోదావరిలో ఆరుగురు యువకులు గల్లంతయ్యారు. అంబటిపల్లి గ్రామానికి చెందిన నలుగురు కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గోదావరిలో శనివారం రోజు సాయంత్రం వేళల్లో స్థానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరిలో గల్లంతు అయ్యారు. అంబటిపల్లి గ్రామానికి చెందిన పత్తి వెంకటస్వామి ఇద్దరు కుమారులు పత్తి మధుసూదన్, వయస్సు 18 పత్తి శివ మనోజ్ ,వయస్సు 15 తోకరి రాజు కుమారుడు తొగరి రక్షిత్ వయస్సు13 కర్నాల సమ్మయ్య కుమారుడు కర్నాల సాగర్ వయస్సు16 కొర్లకుంట గ్రామానికి చెందిన పండు వయస్సు 18 రాహుల్ 19 సంవత్సరాలు ఆరుగురు యువకులు గోదావరి స్నానానికి వచ్చి గల్లంతు అయ్యారు. సంఘటన స్థలానికి మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ చేరుకొని పరిశీలిస్తున్నారు. గల్లంతైన యువకుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినట్టు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సతీష్ గౌడ్.



**టేకుమట్ల జూన్ 07 ప్రజాజ్యోతి న్యూస్:**
మండలంలోని పెద్దంపల్లి గ్రామంలోకన్నూరి రాజయ్య కూతురు అఖిల వెడ్స్ రజనీకాంత్,అమ్మగార్డెన్ లో దీపిక వెడ్స్ సాయికృష్ణ,అలాగే అచ్చే రజిత కి:శే.సాగర్ కూతురు రుచిత వెడ్స్ ప్రవీణ్ ల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులకు చిరు కానుక అందించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ధొంతుల శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం,మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, కోశాధికారి శాస్త్రాల కిరణ్,చిట్యాలశ్రీనివాస్,వాసాలరవి,బూడిదసరోత్తం,చిట్యాలభద్రయ్య,శాస్త్రాలసమ్మయ్య,అచ్చెరాంబాబు,స్వామి,రమేష్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాల అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరణ

**- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద చేతుల మీదుగా కరపత్రం విడుదల**



**వరంగల్ సిటీ, జూన్ 7(ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రి కళాశాలలో అడ్మిషన్ల కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. వి రాధిక మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి అడ్మిషన్ లు ప్రారంభించినట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినిలు కళాశాలలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ, డి ఆర్ డి ఓ, సీపిఓ, డి ఎస్ సి డి ఓ, డిఇఓ, ఎం ఆర్ ఓ, సోషల్ వెల్ఫేర్ డి సి ఓ, తూర్పు కళాశాల ప్రిన్సిపల్ , మరియు అధ్యాపకులుపాల్గొన్నారు

## బక్రీద్ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు



కోనరావుపేట:జూన్.7(ప్రజా జ్యోతి):
మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ వేడుకలు శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.మండలంలోని బావుసాయి పేట,చాంద్ నగర్,నిమ్మపల్లి గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ముస్లింల మత గురువు బక్రీద్ పండుగ సందర్భంగా పండుగ ప్రాముఖ్యతను,విశిష్టతను వివరించారు.ప్రతి ముస్లిం ఖురాన్ లో చెప్పిన విధంగా నడుచుకోవాలని,శాంతియుతంగా జీవించాలన్నారు. పేదలకుసాయం చేయాలన్నారు.అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు



వీణవంక జూన్:7(ప్రజాజ్యోతి):
వీణవంకచల్లూర్‌పలుగ్రామాలలోశనివారంబక్రీద్‌వేడుకలనుభక్తిశ్రద్ధలతజరుపుకున్నారు.ఉదయంనుంచేముస్లీం సోదరులతో ప్రార్థన స్థలాలన్నీ కిటకిటలాడాయి.సామూహి క ప్రార్థనలు అనంతరం మత గురువులు అందించే ధర్మ సందేశాలను విన్నారు. ముస్లీం సోదరులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రార్థనలో పాల్గొన్నారు.పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు.సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.మండలాల్లో పండుగ ఈద్ నమాజు ఆచరించారు. కొందరు ముస్లీంసోదరులు తమ సమీప ముస్లిమేతర స్నేహితులను ఇండ్లకు ఆహ్వానించి సేమియా,పాయసం వడ్డించివారితో ఆనందం పంచుకున్నారు. ఈసందర్భంగా ఈ కార్యక్రమంలో నాయకులు, పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట, జూన్07( ప్రజాజ్యోతి ): జమ్మికుంట మండలంలో నగురం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులకు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో భూమి పూజ చేసి ముగ్గు పోశారు. అనంతరం అదే గ్రామంలో నూతనంగా



నిర్మించిన పోచమ్మ ఆలయాన్ని సందర్శించారు. బిజిగిరి షరీఫ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోశెట్టి నాగభూషణం అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో అతని అనారోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని మనోధైర్యం అందించారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు రాచపల్లి రమేష్, నాగురం మాజీ సర్పంచ్ అంతటి సమ్మయ్య గౌడ్, ఊర సంపత్ రావు, కవంపల్లి శ్రీనివాస్, అంతటి సంతోష్, కావాంపల్లి సంపత్, దార వెంకట శ్రీనివాస్ పాల్గొన్నారు..

# సైదాపూర్ లో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

### త్యాగానికి నిదర్శనం బక్రీద్ పండుగ



సైదాపూర్ : జూన్ :7 ప్రజా జ్యోతిః
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని ఈదుగా ప్రాంగణంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు నిర్వహించారు జర్నలిస్ట్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రవక్త హజరత్ ఇబ్రహీం అలై సలాం ప్రవక్తల్లోని విశ్వా గ్రహించేందుకు అల్లా పలుమార్లు ఇబ్రహీం అలై సలాం అల్లా వారిని పరీక్షించాడు అని ఇబ్రహీం అలైహి సలాం నిద్రిస్తున్న సమయంలో నిద్రలో అల్లా కనిపించి నీ కుమారుడిని తనకు బలి ఇవ్వమని అల్లా ఆదేశించాడు ఇబ్రహీం తనకు వచ్చిన కల గురించి ఒక్క గానొక్క కుమారుడైన ఇస్మాయిల్ అలైహి సలాం అల్లా కోసం బలి ఇచ్చి ఎందుకు ఇబ్రహీం అలైహి సలాం సిద్ధమయ్యాడు దైవ భక్తుడు అయిన ఇబ్రహీం అలైహి సలాం అల్లాకు బలి ఇస్తున్న క్రమంలో కొడుకు ఇస్మాయిల్ అలైహి సలాం మెడపై కత్తి పెట్టాడు కొడుకు ఇస్మాయిల్ అలీ సలాం నీ తప్పించి తన స్థానంలో పొట్టేలుని అల్లా ఇవ్వగా పొట్టేలుని అల్లా కోసం ఇబ్రహీం అలైహి సలాం పొట్టేలుని కురుబాని ఇచ్చారు అని చరిత్ర చెబుతుంది అని పవిత్రమైందిగా భావిస్తారు. ఒక గొర్రె పొట్టేలు మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగాన్ని పేదలకు పంచి పెడతారు. మిగిలిన భాగాల్లో రెండో దానిని బంధువులకు, మూడో భాగాన్ని తమ కోసం ఉంచుకుంటారు. దీనినే ఖుర్బానీ అంటారు. హజ్ యాత్రముస్లింలు ఈ మాసంలోనే హజ్ యాత్ర చేపడతారు. పవిత్ర స్థలం మక్కాను సందర్శించడానికి ఇష్టపడతారు. సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి వెళ్లి మస్జిద్-అల్-హరామ్లోని కాబా చుట్టూ ఏడుసార్లు ప్రదక్షిణాలు చేస్తారు. బక్రీద్ పండుగ రోజు ముస్లింలు అందరూ చేరుకుని ప్రార్థనలు చేస్తారు. ప్రార్థనల అనంతరం ఈద్ ముబారక్ అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటారు.ఖుర్బానీ ఇవ్వడం ఆనవాయితీబక్రీద్ సందర్భంగా ప్రతి ముస్లిం విధిగా పొట్టేలు మాంసాన్ని ఖుర్బానీ ఇచ్చి పేదలకు పంచడం ఆనవాయితీ. ఈ పండుగ సందర్భంగా ముస్లింలు తమ జీవిత కాలంలో ఒక్కసారైనా అతి పవిత్రమైన మక్కాను సందర్శించి ముక్తిని పొందాలి తెలిపారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచి మానేరు విద్యా సంస్థలు

### విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హగ్స్ అండ్ హార్ట్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించిన బండి



కరీంనగర్ బ్యూరో, జూన్ 07, (ప్రజాజ్యోతి):
ప్రస్తుత కాలంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచి కరీంనగర్ లోని మానేరు విద్యా సంస్థలు అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో తీగలగుట్టపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన మానేరు హగ్స్ అండ్ హార్ట్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ను శనివారం ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విలువలు, అత్యున్నతమైన అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన మానేరు విద్యాసంస్థల్లో జరుగుతున్నదని కొనియాడారు. గత 39 సంవత్సరాలుగా కరీంనగర్ లో విద్యా బోధనను కొనసాగిస్తున్న మానేరు విద్య సంస్థల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనందించడం మానేరు విద్యాసంస్థలకే దక్కిందన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యారంగంలో 39 ఏళ్లుగా సేవలందించడం అద్భుతం అని అన్నారు. కేవలం విద్యారంగంలోనే కాకుండా వివిధ రంగాల్లో మానేరు విద్యాసంస్థలు పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. మానేరు విద్యాసంస్థల అధినేత కదారి అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యనందించడమే లక్ష్యంగా ప్రపంచ స్థాయిలో విద్యాబోధనను అందించే విధంగా హగ్స్ అండ్ హార్ట్స్ స్కూల్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) తరహా విద్యా విధానాన్ని ఈ పాఠశాలలో బోధించడం ఉన్నట్లు తెలిపారు. ఇటీవల వెల్లడైన జేఈఈ, ఐఐటి, ఇంటర్, ఎంసెట్ ఫలితాల్లో మానేరు విద్యాసంస్థలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలతో ఆల్ ఇండియా ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా సి బి ఎస్ ఈ, పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. అంతకు ముందు అతిథులను విద్యాసంస్థల్లో ఆధ్వర్యంలో ఘనంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కదారి సునీతారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ రమేష్, మాజీ కార్పొరేటర్లు కోలగాని శ్రీనివాస్, కాసెట్టి లావణ్య శ్రీనివాస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆబాది లో ఘనంగా పోచమ్మ బోనాలు



జమ్మికుంట, జూన్ 7,( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపడుచులు బోనం ఎత్తుకొగ శివ కేశవ సేవా కళాబృందం కోలాటం తో, డప్పు చప్పులతో ఊరేగింపుగా పోచమ్మ తల్లి గుడికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారికి అన్న ప్రసాదాలు సమర్పించి అందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ప్రజలంతా సుఖంగా ఉండాలని అమ్మవారిని కొలిచారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ నాయకులు ఆకుల రాజేందర్, రావికంటి సదాశివుడు, ఏగిత అశోక్, భోగం వెంకటేష్, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కొనరావుపేట:జూన్.7(ప్రజా జ్యోతి):** మండలంలోని మరిమడ్ల గ్రామంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ముంద రెడ్డి ఉపాధ్యక్షులు ఆకుల దేవయ్య కోశాధికారి పుల్కం భూమయ్య లక్కం నారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరము కలిసి ఐక్యంగా సంఘ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో ఈదుల్ జుహా పండుగ



**జమ్మికుంట, జూన్07( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని శనివారం ఈదుల్ జుహా (బక్రీద్)ను ముస్లిం ప్రజలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు చేసినారు. ముస్లిం మత గురువు మౌలానా నౌమన్ హాష్మి గారు ఖురాన్ లోని సూక్తులను చదివి వినిపించారు. ఈ సందర్భంగా మౌలానా నౌమాన్ హాష్మి గారు ప్రసంగిస్తూ ఓ నిజమైన దైవదాసుడు తన మనోవాక్కాయ కర్మల ద్వారా విశ్వాస పరిపూర్ణతను నిరుపించుకుంటే అల్లాహ్ అతనికి ఎలాంటి మహోన్నత స్థానం ప్రసాదిస్తాడో హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం దృష్టాంతమే నిదర్శమని కేవలం అల్లాహ్ ప్రసన్నత కోసం తనయుణ్ణి (హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాం)ను దైవ మార్గంలో సమర్పించడానికి మానసికంగా సిద్ధమైన మరుక్షణం నుండి ఆయనకు ఒక్కొక్క ఆచరణకు ఒక ప్రత్యేకత సంచరించుకున్నదని ప్రళయం వరకు ఒక్కో ఆచరణ సజీవంగా ఉంటుందని ఈదుల్ జుహా పండుగ మనకు ఆ మహనీయుల త్యాగనిరతిని ఒక్కో ఆచరణకు గుర్తు చేస్తూ మనకు ఆదర్శంగా నిలిచి వుంటాయని, దైవ మార్గంలో ధన, ప్రాణాల త్యాగానికి సిద్ధం చేయడానికి ప్రతి ఏటా వస్తూ ఎన్నో వరాలను మోసుకొస్తున్నదని కాబట్టి ఇబ్రహీం అలైహిస్సలాం చేసిన మహోన్నత సాంప్రదాయాన్ని ముగ్ధదైన దైవం దాని పండుగ వేడుకలో ఒక భాగం చేశాడు అదే ఖుర్బాని. ఖుర్బానీ చేసిన జంతు మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగం నిరుపేదలకు, ఒక భాగం బంధుమిత్రులకు, ఒక భాగం ఇంటి కోసం వాడుకోవాలి.కాబట్టి మనం పండుగ పరమార్థాన్ని గ్రహించినట్లయితే ఆ మహనీయుల స్ఫూర్తితో మనలో కూడా ఎన్నో సుగుణాలు జనించే అవకాశం వున్నదని నౌమాన్ హాష్మి చెప్పారు. ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు అలింగనం చేసుకొని సందడిగా కనిపించారు? తమ ఇంట్లో తయారుచేసిన షిర్ కురుమను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సమీర్, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, కార్యదర్శి జమాల్ అష్రాఫ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్, సభ్యులు సర్వర్, తాజ్, ఆజం, అజ్మత్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు..

## బేతిగల్ గ్రామంలో డివిజనల్ స్థాయి టోర్నమెంట్

**వీణవంక జూన్ 7:(ప్రజాజ్యోతి):** వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో శనివారం హుజురాబాద్ డివిజనల్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మసాడి చొక్కరావు ఆర్థిక సాయంతో ఈ పోటీలు ప్రారంభించడం జరిగింది.శనివారం రోజు కొరపల్లి,గంగారం,సైదాబాద్, బేతిగల్ టీం లు అడగా నాలుగు రోజుల్లో వీణవంక, జమ్మికుంట,హుజురాబాద్ మండలాల టీమ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాసాడి చొక్కా రావు మాట్లాడుతూయువకులు మానసికంగా మరియు శారీరకంగా అన్ని అంశాల్లో బాగుండాలని, యువతకు చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి అలవాట్లు చేసుకోవాలని క్రికెట్ ఆడటం మానసిక ఉల్లాసాన్ని మరియు శారీరక వ్యాయామాన్ని కలగజేస్తుందని తెలిపారు. వారికి క్రీడాకారులందరూ మనస్ఫూర్తిగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం లో సిరువేరి



రంజిత్,ప్రజాపాతి,ఇజ్జిగిరి వెంకటేష్,మడ్డీ అనిల్, మడ్డీ రాకేష్,గౌతం,పోతుల రమేష్,మోరే అరుణ్, శ్రీనివాస్,సంపత్,ఉన్నారు.

## దాతల సహకారంతో పూసల స్మశాన వాటికను అభివృద్ధి చేద్దాం : పురం రమణ

**సుల్తానాబాద్ జూన్ 7 (ప్రజా జ్యోతి):** పూసల స్మశాన వాటికలో కనీసం సౌకర్యాలు లేకుండా ఇబ్బందుల గురవుతున్నామని టిఆర్ఎస్ నాయకులు పురం రమణ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూసాల గ్రామ ప్రజలు ఎన్నిసార్లు అధికార ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ స్పందించి స్మశాన వాటికను అభివృద్ధి చేసిన పరిస్థితి ఇంతవరకు దాపురించలేదు. పూసాల గ్రామంలో ఎవరైనా మరణిస్తే నరకయాతన అనుభవిస్తున్నారు. పూసాల స్మశాన వాటికలో నీటి సౌకర్యం లేదు. అంతేకాకుండా కరెంటు సౌకర్యం కూడా లేదు. నడవడానికి దారి లేదు. శవాన్ని కాల్చి వేద్దామంటే సౌకర్యం లేదు. తిప్పలు పడి శవాన్ని దహనం చేసిన తర్వాత చివరికి మినరల్ వాటర్ డబ్బాల ద్వారా నీటిని తీసుకొని వచ్చి స్నానాలు చేసే పరిస్థితి దాపురించింది. పూసాల గ్రామ ప్రజలే కాకుండా, ఇతరులు కూడా అక్కడికి వచ్చి శవాన్ని దహనం చేసుకొని వెళుతుంటారు. ముఖ్యంగా పూసాల గ్రామం మున్సిపాలిటీలో విలీనం ఐ దాదాపు 7 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ పూసాల స్మశాన వాటికను అభివృద్ధి చేద్దామన్న ఆలోచన ఎవ్వరికి రాలేదు. గ్రామస్తులందరూ ఎన్నోమార్లు అధికారులకు మొరపెట్టుకున్న లాభం లేకుండా పోయింది. చివరికి చేసేది



ఏమీ లేక పూసాల గ్రామ ప్రజలు విరాళాలు సేకరించి పూసాల స్మశాన వాటికను అభివృద్ధి చేసుకోవాలన్న ఆలోచనకు వచ్చి, విరాళాల కోసం తాపత్రయ పడుతున్నారు. పూసాల పరిధిలో దాదాపు 50 నుండి 60 రై స్ మిల్లులు ఉన్నాయి అంతేకాకుండా ఎంతోమంది ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు మేధావులు ఉన్నత వర్గాలు ఉన్నటువంటి పూసాల గ్రామంలో కనీసం స్మశాన వాటిక లేకపోవడం దారుణమైన పరిస్థితి. ఒక్కసారి మానవతా దృక్పథంతో ఆలోచించి మన పూసాల స్మశాన వాటిక అభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. తమకు తోచినంత సహాయం అందజేసి పూసాల స్మశాన వాటిక అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రతి ఒక్కరిని పేరుపేరునా కోరుకుంటున్నాము తెలియజేశారు. ఎంతోమంది రైస్ మిల్లర్లు ఉన్నత వర్గాలు మేధావులు ప్రజాప్రతినిధులు దేవాలయాలకు, నిరుపేదల వివాహాలకు, ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు సహాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అదే పద్ధతిలో పూసాల స్మశాన వాటిక అభివృద్ధి విషయంలో ఇతరుల మీద ఆధారపడకుండా, మన అభివృద్ధిని, మనమే చేసుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్లి పూసాల స్మశాన వాటికను సుందరంగా తీర్చి దిద్దుకుందామని, దీనికి అన్ని వర్గాలు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## స్క్రాప్ దుకాణంలో అగ్నిప్రమాదం



**జగిత్యాల,జూన్ 7, ( ప్రజాజ్యోతి):** జగిత్యాల అర్బన్మండలం ధరూర్ గ్రామంలోని స్క్రాప్ దుకాణంలో అగ్నిప్రమాదం జరిగింది ఈ ప్రమాదం కారణంగా భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి.

స్క్రాప్ దుకాణం సమీపంలోనే పెట్రోల్ బంక్ తో గృహ సముదాయాలు ఉండటంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీగా ఎగిసిపడుతున్న మంటలు కారణంగా ధరూర్ గ్రామంలో దట్టమైన నల్లటి పొగ అలుముకుంది.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# రేషన్.. పరేషాన్...

## - దుకాణాల వద్ద లబ్ధిదారుల అవస్థలు

## - గంటల తరబడి పడిగాపులుక్యూలైన్లలో సంచులు, పత్రాలు

**సర్వర్ ప్రాబ్లంతో చాలా మంది వెనక్కిఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం అందుకు తగినట్లుగా ఏర్పాటు చేయకపోవడంతో జిల్లా వ్యాప్తంగా తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులు రేషన్ దుకాణాల వద్ద అవస్థలు పడుతున్నారు. సన్నం బియ్యం అందుతాయో లేవోనన్న ఆందోళనతో షాపుల వద్ద బారులు తీరి నిల్చుంటున్నారు. గంటల తరబడి లైన్లలో నిలబడలేక సంచులు, కార్డులు పెడుతూ వేచి చూస్తున్నారు. మరోవైపు సర్వర్‌లో తలెత్తిన లోపంతో రోజంతా పడిగాపులు కాస్తూ ఓపిక నశించి తిరిగి నిరాశతో ఇళ్లకు వెళ్తున్నారు.**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ 7:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకునిజూన్లో మూడు నెలలకు సరిపడారేషన్ఒకేసారి ఇస్తుండడంతోలబ్ధిదారులు షాపుల ముందు భారీగానేక్యూ కడుతున్నారు. అయితే, సర్వర్‌డౌన్ కావడం, మూడు నెలల రేషన్‌కోసం ఒక్కొక్కరు ఆరుసార్లువేలిముద్రలు వేయాల్సి రావడంతోఒక్కొక్కరికి సరుకులు ఇవ్వడానికి 20నిమిషాల వరకు టైం పడుతోంది. రిజిస్టర్ లో వివరాలు రాసుకోవడం,సరుకులు తూకం వేయడం వంటిప్రక్రియ పూర్తయ్యే సరికి ఇంకాఆలస్యమవుతోంది.దీంతో లబ్ధిదారులు రేషన్ షాపులముందు గంటల తరబడి క్యూలుకట్టాల్సి వస్తున్నది. కొన్నిచోట్ల లైన్లోచివరన ఉన్నవారు తమదాకాసరుకులు వస్తాయో.. రావోననిడీలర్లతో వాదనలకు దిగుతున్నారు.మూడు నెలల సరుకులు కావడం,షాపుకు వెళ్తే ఆలస్యమయ్యే అవకాశంఉండడంతో చాలామంది కూలీలకు,పనులకు వెళ్లకుండా రేషన్ షాపులబాట పడుతున్నారు.ఒక్కో లబ్ధిదారుడికి మూడు నెలలకుగాను సన్న బియ్యం, చక్కెర, గోధుమలుఇవ్వడానికి బయోమెట్రిక్ నెలకురెండు సార్లు చొప్పున ఆరుసార్లువేలిముద్రలు తీసుకోవాల్సి వస్తోందని,సర్వర్డైన్తో ఈ ప్రక్రియ మరింతఆలస్యమవుతోందని డీలర్లు చెప్తున్నారు.సమస్యను ఉన్నతాధికారుల దృష్టికితీసుకెళ్లినా స్పందించడం లేదంటున్నారు. డీలర్లు కూడా షాపులోఒకరు, లేదా ఇద్దరినే పనిలోపెట్టుకుంటుండడంతో పంపిణీఆలస్యం అవుతోందని అంటున్నారు.ఒక్కొక్కరికి 6 కిలోలు అంటే మూడునెలలకు 18 కిలోల బియ్యం,అంత్యోదయ కార్డుదారులకు 35కిలోల చొప్పున 105 కిలోల రైస్ఇస్తున్నారు.సర్వర్ వచ్చినా ఇంతకుముందు 24 కిలోలకు ఒకేసారి తంబ్‌వేయగా ప్రస్తుతం 20 కిలోలకు ఒకసారి నాలుగు కిలోలకు మరోసారి.. ఇలా మూడు నెలలకు సుమారు ఆరు సార్లు తంబ్ వేయాల్సి వస్తుంది. ఈ కారణంగా ఒక గంట సమయంలో కేవలం ఇద్దరి నుంచి ముగ్గురికి మాత్రమే రేషన్ ఇవ్వడం జరుగుతుంది. దీంతో ప్రజలు గంటల తరబడి లైన్‌లో వేచిచూడాల్సి వస్తున్నది. ప్రభుత్వం సరైన సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్నారు.

# డయల్ 100 రెస్పాన్స్ సూపర్

**కరీంనగర్ క్రైం,జూన్ 07 ,ప్రజాజ్యోతి:** డయల్ 100 రెస్పాన్స్ సూపర్ అనటానికి కరీంనగర్ లో శనివారం జరిగిన ఓ సంఘటన నిదర్శనమని చెప్పుకోవచ్చు,కరీంనగర్ ప్రశాంత్ నగర్ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లే పని మీద వచ్చిన ఓ మహిళ ఆటో ఎక్కి ఆధార బాధరలో ఆటో దిగి తన యొక్క కవర్ బ్యాగును ఆటోలో మరిచి పోయింది,ఆ మహిళ వెంటనే డయల్ 100 కి కాల్ చేసింది,10 పదినిమిషాల్లోపే త్రీ టౌన్ బ్లూ కోర్టు సిబ్బంది



సంఘటన స్థలానికి చేరికొని సదరు మహిళ దగ్గర వివరాలు సేకరించి కరీంనగర్ బస్టాండ్ లో వెతకగా ఆటో డ్రైవర్ కవర్ బ్యాగును పోలీసులకు అప్పగించాడు,డాక్యుమెంట్స్ తో పాటు కవర్ లో ఉన్న డబ్బును బ్లూ కోర్టు సిబ్బంది మహిళకు అందజేశారు.ఈ సందర్భంగా సమయానికి స్పందించిన బ్లూ కోర్టు సిబ్బందిని 3టౌన్ సిఐ జాన్ రెడ్డి అభినందించారు,

# అగ్నిప్రమాదంలో నష్టపోయిన గోదాం బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల,జూన్ 7,(ప్రజాజ్యోతి):** జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో ప్లాస్టిక్ గోదాం అగ్నిప్రమాదానికి గురి కావడంతో విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి అగ్నిప్రమాదంలో నష్టపోయిన గోదాం బాధితులను పరామర్శించారు.జీవన్ రెడ్డి మాట్లాడుతూ జరిగిన నష్టం చాలా తీవ్రం అయింది.నేను హైదరాబాద్ లో ఉండగానే విషయం తెలిసింది వెంటనే అధికారులతో మాట్లాడను వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో తొందరగా స్పందించారు మంటలు అదుపు చేశారు.మంటలు అదుపు కాకపోతే చాలా నష్టం జరుగుతుండే పక్కనే జన నివాసీత ప్రాంతం మరో పక్కన పెట్రోల్ బంక్ ఉంది.నాలుగు అగ్నిమాపక వాహనాలు సరైన సమయంలో చేరుకోవడంతో మంటలు అదుపులోకి వచ్చాయి అని అన్నారు.అధికారులు సంఘటణ స్థలాన్ని పరిశీలించారు ప్రభుత్వం తగు నష్టపరిహారాన్ని అందిస్తుంది అని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



**చొప్పదండి, జూన్ 7 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ క్రాస్ రోడ్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్నకొండకు చెందిన ముద్దసాని సంపత్ అనే యువకుడు గాయాల పాలయ్యాడు. బొలెరో వాహనం, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన యువకుడ్ని చికిత్స నిమిత్తం పోలీస్ వాహనంలో ఎస్సై నరేష్ రెడ్డి ఆస్పత్రికి తరలించారు.

# నూతన ఎస్ఐ ని సన్మానించిన బిజెపి నాయకులు



**వీణవంక జూన్ 7:(ప్రజా జ్యోతి):**వీణవంక పోలీస్ స్టేషన్ గత రెండు రోజుల క్రితం బాధ్యతలు తీసుకున్న ఎస్సై ఆవుల తిరుపతిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ నరసింహ రాజు,అది రెడ్డి,సదానందం,రవీందర్,పెద్ది మల్లారెడ్డి,శ్రీనివాస్ యాదవ్, బాబురావు, వెంకన్న, తిరుమల్,తిరుపతి రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 2009-2010 బ్యాచ్,10వ, తరగతి పూర్వ విద్యార్థులు




**గూడూరు,జూన్. 07ప్రజాజ్యోతి**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో శనివారం 2009-2010పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు.15 సంవత్సరాల తరువాత కలుసుకున్న వారు తమ అనుభవాలను గుర్తు చేసుకోనీ,వారి అభిప్రాయాలను ఒకరికొకరు పంచుకునీ సంతోషాన్ని వ్యక్తం చేశారు..అనంతరం వారు చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ,పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. 15సంవత్సరాల కలుసుకున్న వారందరు సంతోషాన్ని వ్యక్త పరుస్తూ,మేమందరం ఎక్కడెక్కడో ఉన్న అందరం కలుసుకోవాలనే ఉద్దేశ్యంతో అహర్నిశలు కష్టపడి అందరికి ఫోన్ చేసిన మా మిత్రులు జి. స్వామి,బి.సంతోష్, జి. రఘు, పి. సంతోష్,రేవంత్, రవి,రమేష్,సంపత్ లకు 2009-2010బ్యాచ్ తరుపున వారికీ ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారికీ పాఠాలు బోదించిన ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా ఉపాధ్యాయులు వారికీ అభినందనలు తెలిపారు.

# పూరాణిపేట స్టార్స్ వారి ఆధ్వర్యంలో ఆహార భద్రత దినోత్సవం అవగాహన సదస్సు

**-10 రూ. ల సొంతడబ్బులతో పానీపూరీ కొనుక్కొని తింటే, ప్లేట్‌లోని నీళ్ళను కూడా వదలకుండా తాగుతాము**

**10రూ.ల లో ఐస్‌క్రీం కొంటే చివరికి మూతకు వున్నది కూడా వదలకుండా నాకుతాము**

**-ఆహారం వృధా చేయడం మహా పాపం**



**జగిత్యాల, జూన్07, ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణంలోని పూరాణిపేట స్టార్స్ వారి ఆధ్వర్యంలో ఆహార భద్రత దినోత్సవం ను పురస్కరించుకొని శనివారం రోజున శివంజనేయ కల్యాణ మంటపంలో ఆహార భద్రత అనే విషయం గూర్చి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళమణులు మాట్లాడుతు మనం పెళ్ళి భోజనాలలోను, జన్మదిన వేడుకలలోను ఇతర ఏదైనా వేడుకలకు వెళ్ళిన తర్వాత, అక్కడ ఆహారాన్ని ఎందుకు వృధా చేస్తున్నాం అని ప్రశ్నించుకున్నారు అవునా కదా అని ఆడిగారు ఇలా చేయడం వల్ల మనకేమైనా లాభం వస్తుందా అంటే అదీ రాదు అని అన్నారు ఇలాంటి వాటి గురించి ఒక్కసారి ఆలోచిద్దామా..? అంటూ క్రింది విధంగా వివరించారు. “అన్నం పరబ్రహ్మ స్వరూపం”. అలాంటి అన్నాన్ని తయారు చేయాలంటే ఎంతో మంది శ్రమ ఉంటుంది ఒక్కొక్క ధాన్యపు గింజ ఆహారంగా మారడానికి, అది మన కడుపులోకి రావడానికి ఎంతో మందిరైతులశ్రమ,పెట్టుబడి ,కూలీల చెమట చుక్కలు ఉన్నాయనేది మనం మరవకూడదు అని అన్నారు మన కుటుంబాలలోనే మన తండ్రి, తల్లి తమ జీవితమంతా ఈ ఆహారం కోసం ఎంతో కష్టపడటం మనం చూసే ఉంటాం కదా అలాంటప్పుడు ఎందుకు వృధా చేస్తున్నారు .ప్రపంచంలో అన్నిటి కంటే పెద్ద బాధ “ఆకలి” ప్రతీ సంవత్సరం కోట్లాది మంది ఆహారం లేక ఆకలి చావులకు గురి అవుతున్నారు. ఎంతో మంది పేదలు చాలీ చాలని మెతుకులతో జీవనం సాగిస్తున్నారు. ఎంతో మంది అన్న పానీయాలతో అలమటించి తమ ఆకలి కేకను వినే నాథుడు ఎవరైనా వస్తారని వేచి చూసి చివరాఖరికి తమ కడుపుకు పట్టెడన్నం లేక ఆకలితో చనిపోతున్న అభాగ్యులు ఎందరో కానీ మనం మాత్రం డబ్బు డాబుతో అనే అహంకారంతో ఆహారాన్ని వృధా చేసి, ఇతర ప్రాణుల నోటి ముద్దను దూరం చేస్తూనే ఉన్నాము ఇది నిజం కాదా అని ప్రశ్నించారు ఇంట్లో అయినా, బయట అయినా మనం ఆహారాన్ని వృధా చేయడం మహా పాపం. అలాగే మనం మన పిల్లలకు కూడా ఆహారం వృధా చేయకుండా బాల్యం నుంచే అలవాటు చేస్తే పిల్లలు పెండ్లి లకు , పుట్టినరోజు వేడుకలకు ,ఇతరత్రా ఫంక్షన్స్ కి వెళ్ళినప్పుడు మనం వృధా చేసే ఆహారంను చూపుతూ మనము వృధా చేసే ఆహారము ఎంతో మంది నిరుపేదల కడుపు నింపొచ్చు అనేది పిల్లకు వృధా అవుతున్న ఆహారాన్ని చూపిస్తే పిల్లలు కూడా తెలుసకునే అవకాశం ఉంది అలాగే మనం కిట్టీ పార్టీలని, నెలకో వేడుకల చొప్పున ఎంత ఆహారం వృధా చేస్తున్నామో మరోసారి ఆలోచించుకుందాం అని తెలిపారు ఆర్భాటాలకు వెళ్లకుండా ఉన్నదాంట్లో తృప్తిగా ఆహారాన్ని వాడుకుందాం అని అన్నారు.అందుకే ఇక నుంచైనా మనం తినే ఆహారాన్ని వృధా చేయకుండా కావాల్సినంత మాత్రమే ఉపయోగించు కోవాలి ఒకవేళ అనివార్య కారణాల పరిస్థితుల్లో వేడుకల్లో మిగిలిన ఆహారాన్ని వృధా చేయకుండా మనం ముందుగా సమాచారం ఇచ్చి ఏ అనాధ ఆశ్రమంలోనో, వృద్ధాశ్రమంలోనో ఇస్తే కనీసం వారు విందు భోజనం చేసిన తృపైనా మనకు వస్తుంది. వారికి ఒకపూట మంచి భోజనం చేసామనే సంతృప్తి మనకు కలుగుతుంది శనివారం రోజు ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా పురాణీపేట స్టార్స్ కిట్టీ పార్టీ తరపున ఆహారాన్ని వృధా చేయకుండా మనం ఫంక్షన్ లలో కూడా సరిపోయేంత గానే పెట్టుకొని, పక్కన ఉన్న వారికి ఆదర్శంగా నిలబడేలా ఉండాలని నిర్ణయం తీసుకోవటం జరిగింది. దయచేసి ఆహారాన్ని వృధా చేయకండి... రైతుల కష్టం ఆలోచించండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రచయిత్రి మార విజయ లక్ష్మీ మాట్లాడుతూదేవుడి దగ్గర కోటి దీపాలు పెట్టిన రాని పుణ్యం ఆకలితో ఉన్నవాడికి ఒక బుక్క అన్నం పెట్టిన పుణ్యాన్ని ఇస్తాడు దేవుడు అని చెప్పుకొచ్చారు మీరు ఆహారం వృధా చేసే ముందుతినడానికి తిండి లేని పేదవారి గురించి ఆలోచించండి అప్పుడు అన్నం విలువ ఏంటో తెలుస్తుంది అని అన్నారు.ఒక్కసారి ఆలోచించండిదయచేసి అన్నం వృధా చేయకండికోటి విధ్యలు కూటి కొరకే..... భోజనాల కార్యక్రమంలో మనం తినే ఆహారం ఇలా వృద్ధచేస్తున్నాము అని ఆలోచించుకోవాలి కొందరు ఫంక్షన్లల్లోఎందుకు పడేస్తున్నావ్ అంటే అన్ని ఒక్కో ఒక్కో రకం తినేసరికి అన్నం తినలేక పోయాం అంటున్నారు, అసలు తినను చేతకానపుడు ఎందుకు వేసుకున్నావ్ అంటే తిందం అని వేసుకున్న తినబుద్ది కాలేదు అని నిర్లక్ష్యపు సమాధానం చెప్తున్నారు..ఒకముద్ద తక్కువ తిన్నా పరవాలేదు కానీ అన్నాన్ని వృధా చేయొద్దు.. ఒకముద్ద తక్కువ తింటే మనకి ఆరోగ్యం కూడామనం వృద్ధచేసింది మనం తినే ఆహారము కాదు మరొకరి నోటికాడ ఆహారం కూడా అని అన్నారు.చివరగా పూరనిపేట స్టార్స్ కిట్టి పార్టీ వారు ఇకనుండి ఏదైనా ఫంక్షన్ కి వెళ్ళినప్పుడు ఆహారాన్ని వృధా చేయకుండా సరిపోయే అంత తీసుకుంటాము అని నిర్ణయం తీసుకున్నారు.

## శ్రీరాముల పిచ్చమ్మ నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి జూన్ 07 ప్రజా జ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారంరాయపర్తి మండలం ఊకల్ గ్రామంలోశ్రీరాముల మురళి మనోహర్ తల్లి శ్రీరాముల పిచ్చమ్మ శనివారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినరాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,పార్టీ ముఖ్య నాయకులు సదా శ్రీనివాస్, పోలేపక



బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కార్యవర్గ సమావేశం

**మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్**



**టేకుమట్ల జూన్ 07 ప్రజాజ్యోతి న్యూస్:**
టేకుమట్ల మండల కేంద్రంలో బిజెపిపార్టీ మండల ఆధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారాధ్యంలో 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ దేశం కోసం, ధర్మం కోసం,దేశ అభివృద్ధి కోసం ఎల్లవేళల శ్రమిస్తూ దేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టినటువంటి మొదటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు.ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీని అధిక స్థానాల్లో గెలుపొందే దిశగా ప్రతి ఒక్క కార్యకర్తపనిచేయాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి,బట్టల మొగిలి,మండల ప్రధాన కార్యదర్శిలు బండారి సమ్మయ్య,గాజుల అజయ్,మండల ఉపాధ్యక్షులు సంద ప్రభాకర్,రవీందర్, తిరుపతి,మంద వెంకటేష్,సతీష్, మూడెత్తుల కొమురయ్య,బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జె ఎస్ ఆర్

**ఎల్కతుర్తి జూన్ 7 (ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని గుంటూరుపల్లి



గ్రామానికి చెందిన నెట్టం సతీష్ 01.06.2025 రోజున గడ్డి మందు తాగి మృతి చెందిన విషయం తెలుసుకున్న వృక్ష ప్రసాద దాత జాన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి మృతి చెందిన సతీష్ తల్లి తల్లిదండ్రులైన వెంకటేశ్వర్లు ( బుల్లి ) మంజులను పరామర్శించారు. వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని ఆ భగవంతున్ని కోరినట్టు తెలిపారు.వారి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని తెలిపారు. పరామర్శించిన వారిలో బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, మండల మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు బూరుగుల రామారావు, డా. దేవేందర్ రెడ్డి, కోరే పున్నం చందర్, నాంపల్లి అశోక్, కడారి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ

**పర్వతగిరి, జూన్ 07 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలం కొంకపాక గ్రామంలో ముదిరాజ్ కులస్థుల



ఆరాధ్యదైవం శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి కొంకపాక ముదిరాజ్ బంధువుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఎన్నారై కన్వీనర్ శానబోయిన రాజకుమార్ ముదిరాజ్.ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ , వరంగల్ జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు చొప్పరి సోమన్న ముదిరాజ్ జిల్లా డైరెక్టర్ అల్లాడి నరసయ్య హాజరై శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి గుడి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండలం ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు రావుల రాజు , మండల యువత అధ్యక్షుడు పిట్టల రాజు,పర్వతగిరి టౌన్ అధ్యక్షుడు నీరటి వెంకన్న , అల్లాడి ఎల్ల స్వామి, మండల కార్యదర్శి గుర్రం యాదగిరి, యువత ఉపాధ్యక్షులు దండు అశోక్, కొంకపాక ముదిరాజ్ సంఘం పెద్దలు, అల్లాడి యాదగిరి, కొండ సమ్మయ్య, బండారి దేవేందర్, దండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.